క్లుప్తంగా

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కృషి



విప్‌ను కలిసిన అయ్యప్ప స్వాములు

ధర్మపురి/వెల్గటూర్: అయ్యప్ప ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురి ఎమ్మెల్యే కార్యాలయంలో అయ్యప్ప స్వాములు ఆదివారం ప్రభుత్వ విప్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. వెల్గటూర్‌లో అయ్యప్ప ఆలయ నిర్మాణాకి స్థలాన్ని కేటాయించి ఆలయ నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని కోరారు. దీనికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గురుస్వాములు చంద్రమౌళి, పెద్ది శ్రీనివాస్, నరేష్, అయ్యప్ప స్వాములు గండ్ర శ్రీకాంత్‌రావ్, సందీప్‌రెడ్డి, కొత్త తిరుమల్ తదితరులున్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్లు



సీఐ నిరంజన్ రెడ్డి

మెట్‌పల్లి: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్లు తెరుస్తామని సీఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 31న నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రధానంగా యువకులు రోడ్లపైకి వచ్చి కేకులు కట్ చేయడం, బాణాసంచా పేల్చడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దన్నారు. వీటిని ఉల్లంఘించే వారిపై రౌడీషీట్లు తెరుస్తామన్నారు. వేడుకల సందర్భంగా సర్కిల్ పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మల్లన్నస్వామికి చైర్‌పర్సన్ పూజలు



దొంగమల్లన్న స్వామి సన్నిధిలో చైర్‌పర్సన్

గొల్లపల్లి: మల్లన్నపేట దొంగమల్లన్న స్వామిని ఆదివారం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, అర్చకులు స్వామివారి చిత్రపటం, శాలువాతో సన్మానించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

అనుమతి లేకుండా భవనాలు నిర్మిస్తే చర్యలు

ధర్మపురి: మున్సిపల్ అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన తొలగించక తప్పదని మున్సిపల్ కమిషనర్ ఆదివారం హెచ్చరికలు జారీ చేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో అనుమతి లేకుండా అక్రమంగా గృహ నిర్మాణాలు, ఇతర కట్టడాలు నిర్మిస్తున్నట్లు సమాచారం అందిందని, ఇళ్ల యజమానులు మున్సిపల్ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూల్చివేస్తామని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మించుకున్న గృహాలకు నల్లా కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్లు ముఖ్యంగా ఇంటి నంబర్లు ఇవ్వమని, అనుమతులు లభించాకే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు విరాళం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకుని అమెరికాలో స్థిరపడ్డ పొలాస గ్రామానికి చెందిన అన్నారంభట్ల గోపాల్ పాఠశాలలో స్టేజీ నిర్మాణం, సౌండ్ సిస్టమ్, టేబుళ్ల కోసం ఆదివారం హెచ్‌ఎం రాజమౌళికి రూ. 1.25 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

సిరికొండలో ఇసుక రీచ్ ఏర్పాటు

కథలాపూర్: మండలంలోని సిరికొండలో ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని తహసీల్దార్ వినోద్ ఆదివారం తెలిపారు. ఇసుక అవసరముంటే మూడు క్యూ బిక్ మీటర్ల ఇసుకకు రూ. 800 డీడీ రూపంలో చెల్లించి తహసీల్దార్ అనుమతి తీసుకుపోవాలని పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుకను రవాణా చేయాలన్నారు. అక్రమంగా వాహనాల్లో ఇసుకను తరలిస్తే జరిమానా విధిస్తామన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



రాయికల్: పట్టణంలోని త్రికుటాలయం ఆవరణలో చండీ పారివార్ ఆధ్వర్యంలో, అయ్యప్ప సేవా సమితి సహకారంతో మహా పడిపూజను ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఉదయం స్వామివారి ఊరేగింపు, గణపతి హోమం, అభిషేకం నిర్వహించారు. రాత్రి మహా పడిపూజను కన్నుల పండువగా జరిపారు.

మల్యాల: మండల కేంద్రంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. శ్రీహరిహరపుత్ర అయ్యప్పక్షేత్రం దీక్షాపరులు స్థానిక తాటిపాముల అంజన్న ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి, పూజలు చేశారు.

మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి



మల్యాల: షష్ఠిమాసం చివరి ఆదివారం కావడంతో మండల కేంద్రంలోని మల్లికార్జునస్వామి కొలువైన మల్లెగుట్టపై వందలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పట్నాలు, బోనం మొక్కులు చెల్లించుకున్నారు.

ముగిసిన దొంగమల్లన్న జాతర ఉత్సవాలు

గొల్లపల్లి: మల్లన్నపేట దొంగమల్లన్న స్వామివారి జాతర ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం షష్టివారం కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు వేల సంఖ్యలో వచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, ఈవో విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ల పాత్ర కీలకం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విప్ అడ్లూరి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

• ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

జగిత్యాలటౌన్: విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీఎల్ఆర్ గార్డెన్స్‌లో టీఆర్‌టీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు నిస్వార్థంగా పనిచేస్తూ విద్యార్థులకు సత్ప్రవర్తనతో కూడిన విద్యను అందిస్తున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బల్దియా చైర్మన్ అడువాల జ్యోతి,టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేశ్, గుర్రం శ్రీనివాస్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలకు త్వరలో పరిష్కారం

జీవో 317 సహా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తెలిపారు. జీవో 317 సహా పలు సమస్యలపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం గత రెండేళ్లుగా పోరాటం చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బి ప్రసాదరావు, ఒడ్నాల రాజశేఖర్, వి నరేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి వంద కోట్లతో ప్రతిపాదనలు

• ఎమ్మెల్యే సంజయ్ కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: పట్టణ అభివృద్ధికి రూ. 100 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాలలో పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లాకు కేంద్రీయ విద్యాలయం, ఏకలవ్య పాఠశాల త్వరలో మంజూరీ కాబోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి అనందరావు, ప్రధానకార్యదర్శి యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

వెలమ సంక్షేమ మండలి అభివృద్ధికి కృషి

జగిత్యాలటౌన్: వెలమ సంక్షేమ మండలి అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. పట్టణంలోని వెలమ సంక్షేమ మండలి ఆవరణలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలమ సంక్షేమ మండలి అభివృద్ధికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

‘కేజీబీవీల్లో టీచర్ల సర్దుబాటు సరికాదు’



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సారంగాపూర్: కేజీబీవీల్లో పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయడం సరికాదని, దీనిని టీపీటీఎఫ్ (తెలంగాణ ప్రోగ్రేసివ్ టీచర్స్ ఫెడరేషన్) పూర్తిగా వ్యతిరేకిస్తుందని రాష్ట్ర కార్యదర్శి బోగ రమేశ్ అన్నారు. ఆదివారం బీర్‌పూర్ శ్రీలక్ష్మీన్రసింహస్వామి ఆలయ సమీపంలోని గుట్టవద్ద టీపీటీఎఫ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. 20 రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెను ప్రభుత్వం నీరుగార్చాలని చూస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమగ్రశిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కేడీసీసీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, ఎంఈవో నాగభూషణం, దంత వైద్యుడు సూద కళ్యాణ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ ముక్క శంకర్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొక్కుల రాంచంద్రం, ఎడ్ల గోవర్ధన్, రఘుపతి యాదవ్, బీర్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెర్కారి సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కోరుట్ల: డిసెంబర్ 31 వేడుకలు కోరుట్ల సర్కిల్ పరిధిలోని కోరుట్ల, మేడిపెల్లి, కథలాపూర్ మండల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుట్ల సీఐ సురేశ్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సీఐ మాట్లాడుతూ యువకులు, పిల్లలు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. అతిగా మద్యం సేవించి రోడ్లపై, హైవే రోడ్‌పై తిరిగితే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి చట్ట పరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. అ

సారంగాపూర్: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై దత్తాద్రి పేర్కొన్నారు. వేడుకల్లో రోడ్లపై కేకులు కట్‌చేసినా, ప్రజలకు ఇబ్బంది కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మల్లాపూర్: కొత్త సంవత్సర వేడుకలను సంబరంగా నిర్వహించుకోవాలని ఎస్సై రాజు అన్నారు. ఆ డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

ఇబ్రహీంపట్నం: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై అనిల్ తెలిపారు. డీజేలు పెడితే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

కథలాపూర్: మండలంలోని గ్రామాల్లో ఈ నెల 31న రాత్రివేళ వేడుకల పేరిట యువత అల్లర్లు సృష్టించొద్దని ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. గ్రామాల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజస్తాన్‌కు చెందిన మీన కిషన్(20) మృతిచెందాడు. స్థానికుల వివరాలు.. మీనకిషన్ బండలింగాపూర్ గ్రామంలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి ద్విచక్రవాహనంపై మెట్‌పల్లి వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే 70 శాతం పూర్తి

మల్యాల: మండలంలోని 19 గ్రామాల్లో 9400 మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా, ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 70 శాతం పూర్తయింది. అధికారులు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి ఇందిరమ్మ యాప్‌లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుతో చొప్పదండి నియోజకవర్గంలోని 6 మండలాల్లో సుమారు 160కి పైగా గ్రామాలుండగా, ఒక్కో గ్రామానికి 20 నుండి 30 ఇళ్లు కేటాయించే అవకాశం ఉంది. మల్యాల మండల కేంద్రంలో 2000 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాల జనాభాకు అనుగుణంగా ఇళ్ల కేటాయింపు చేపట్టాలని, లేనిపక్షంలో మేజర్ గ్రామ పంచాయతీలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

యెఖీన్‌పూర్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

కోరుట్ల: మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్‌లో ఆదివారం స్వేచ్ఛ సాహితీ సామాజిక సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సురేఖా నర్సింగ్ హోం వైద్యులు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ జనరల్ పిజిషియన్ డాక్టర్ సోమేశ్వర్, యూరాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ భూమయ్య, ఉపాధ్యక్షుడు రుద్ర నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన యువజన సంఘం సభ్యులు



మొక్కలు నాటిన యువకులు

పెగడపల్లి: మండలంలోని రామభద్రునిపల్లిలో అమ్మ పేరిట ఒక చెట్టు అనే కార్యక్రమాన్ని స్థానిక యువజన సంఘం సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువజన కేంద్రం , స్థానిక శాతావాహన యూత్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామం నుంచి ఏడుమోటలపల్లి తాండాకు వెళ్లే రహదారికి ఇరువైపుల పలు రకాల మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజయ్, మధు, వలంటరీ గణేశ్, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

రాయికల్: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో డ్రైవర్ గా పనిచేస్తున్న జంగిలి సుదర్శన్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న 2002- 2003 లో అదే పాఠశాల్లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, ఐ కేర్ ఫౌండేషన్ సభ్యులు కలిసి రూ.18 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు.

మహా పడిపూజకు ఏర్పాట్లు



ధర్మపురి: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మహా పడిపూజ కార్యక్రమాన్ని మహా వైభవంగా నిర్వహించనున్నారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే మొదటి మహాపడి పూజ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి అయ్యప్ప భక్తులు, కాంగ్రెస్ నాయకులు భారీగా తరలిరానున్నారు. స్థానిక గురుస్వాములు పెండాల బాలకృష్ణ, గూడెం అయ్యప్ప స్వామి దేవాలయ గురుస్వాములు పురుషోత్తమచారి మంత్రోచ్చారణలతో మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. సీఐ రాంనర్సింహరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



కథలాపూర్: మండలకేంద్రం నుంచి భూషణరావుపేట వెళ్లే రూట్‌లో ఎస్సారెస్పీ వరదకాలువ వంతెన వద్ద రోడ్డుపై ఇసుక పేరుకుపోయి ఉండటంతో బైకులు, ఆటోలపై వెళ్లేవారికి ప్రమాదకరంగా మారింది. వాహనాల టైర్లు ఇసుకలో ఇరుక్కుపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు చొరవ చూపి రోడ్డుపై పేరుకుపోయిన ఇసుకను తొలగించి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:
లక్ష్మీకాంత్, రోడ్ల భవనాల శాఖ ఏఈ, కథలాపూర్, సెల్ నంబర్:7702537843

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ఒక్కో పనికి ఒక్కో లెక్క

కోరుట్ల రూరల్: మండలంలోని సంగెంలో విద్యుత్ సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. ఒక్కో పనికి ఒక్కో లెక్కన దండుకుంటునట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న చిన్న కనెక్షన్లు చేయటానికి, కొత్త మోటార్ బిగించటానికి ఒక్కో పనికి ఒక్కో రేటు లెక్కన తీసుకుంటున్నారు. వినియోగదారుడు కార్యాస్ వచ్చి విద్యుత్ రావటం లేదని చెప్పినా డబ్బులు ఇస్తేనే పనులు చక్కబెడుతున్నారు. అందిన కాడికి దండుకుంటున్నట్లు తెలిసింది. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రిపేరు చేయించి మళ్లీ అమర్చటానికి రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. మూడు రోజుల క్రితం రైతుల వద్ద డబ్బులు వసులు చేసినట్లు సమాచారం. అదే విధంగా ఓ ఇంట్లో కొత్త మీటర్ బిగించి డబ్బులు తీసుకున్నట్టు తెలిసింది. ఇలా గ్రామంలో విద్యుత్ మీటర్ల ఫిట్టింగు తదితర పనుల్లో స్థానికంగా ఉండే ఓ ఉద్యోగి ఇష్టారాజ్యంగా వసూళ్లకు తెగబడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సదరు ఉద్యోగిని నియంత్రించాల్సిన అవసరం ఉంది.

బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేయాలి



ప్రొసీడింగ్ పత్రాలు అందిస్తున్న వడ్డెపల్లి శ్రీనివాస్

మల్లాపూర్: బీజేపీ పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మండల ఇన్‌చార్జి వడ్డెపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రత్నాపూర్‌లో స్థానిక హనుమాన్ ఆలయం అభివృద్ధికి మంజూరైన ఎంపీ ల్యాండ్ నిధులు రూ.3 లక్షల ప్రొసిడింగ్ పత్రాలను ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోయే పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్, మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు లవంగ శివకుమార్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి సరికెల నర్సిరెడ్డి, బూత్ అధ్యక్షులు మహేందర్, రాజశేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశానికి వలసజీవి మృతదేహం



అశోక్(ఫైల్)

మల్లాపూర్: ఉన్న ఊరిలో ఉపాధి కరువై ఎడారి దేశానికి వలస వెళ్లిన వలసజీవి అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన జరిగిన 10 రోజులకు మృతదేహం ఇంటికి తీసుకురాగా, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కుటుంబసభ్యులు, బంధువుల కథనం ప్రకారం..మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మానాల అశోక్ (45)కు భార్య లక్ష్మి, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబపోషణ, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న అశోక్ మరికొంత అప్పు చేసి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్తూ వస్తున్నాడు. జీతం తక్కువగా ఉన్నా దుబాయ్‌లోని ఓ కంపెనీలో పనిచేసేందుకు 3 నెలల క్రితం మరోసారి వెళ్లాడు. కాగా పదిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అశోక్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చేందుకు స్థానిక నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సౌదిఅరేబియా ఎంబసి అధికారులతో మాట్లాడారు. ఈక్రమంలో ఆదివారం అశోక్ మృతదేహాన్ని ఇంటికి తీసుకురావడంతో కుటుంబసభ్యుల కన్నీరుమున్నీరయ్యారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని నాయకులు కోరారు.

యాదవుల హక్కుల సాధనే లక్ష్యం

సారంగాపూర్: యాదవుల హక్కులను సంపూర్ణంగా సాధించడానికి యాదవులు ఐక్యంగా కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం బీర్‌పూర్ మండలం మంగేళలో యాదవ సంఘ సమావేశంలో జిల్లా స్థాయి యాదవ సంఘాల నాయకులు మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం జిల్లాలో యాదవులకు దక్కాల్సిన హక్కులను సాధించుకోవడానికి లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ, యాదవ సంఘం అడ్‌హాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్‌యాదవ్, సంఘ నాయకులు చెర్కారి సుభాష్, రెబ్బాస్ మల్లన్న, బనుక శంకర్, చల్ల లక్ష్మణ్, చుంచు నరేందర్, నరిగే తిరుపతి తదితరులు పాల్గొన్నరు.

ముగిసిన మైనార్టీ చాంపియన్స్ లీగ్ క్రికెట్ పోటీలు

మెట్‌పల్లి: పట్టణంలోని మినీ స్టేడియంలో జరుగుతున్న మైనార్టీ చాంపియన్స్ లీగ్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్లో ముస్లింపుర, గాజుల పేట టీంలు తలపడగా... ముస్లింపుర టీం విజేతగా నిలిచింది. అనంతరం విజేత, రన్నరప్ టీంలకు మైనార్టీ నాయకులు మెమొంటోలు అందించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు అక్తర్ జానీ, అబ్దుల్ హఫీజ్, రైసుద్దీన్, సాదఖ్, అజీమ్, గఫూర్ చాంద్, ఖలీం, నదీం, ఆరీఫ్ పాల్గొన్నారు.

రూపాయి బిల్లపై మన్మోహన్‌సింగ్ చిత్రం



మన్మోహన్ చిత్రం చూపిస్తున్న కళాకారుడు

గొల్లపల్లి: మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, కవి, లీఫ్ ఆర్టిస్ట్, సైకత శిల్పి గాలిపెల్లి చోలేశ్వర్ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రాన్ని రూపాయి బిల్లపై చిత్రించాడు. ప్రస్తుతం వేములవాడలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆర్ట్ టీచర్‌గా పని చేస్తున్నారు.